## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:334 | సోమవారం జులై 07 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సొంతింటి కల సాకారం: భట్టి విక్రమార్క

ఖమ్మం:
పేదల సొంతింటి కల సాకారం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే సాధ్యమవుతుందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లాలో సొంత నియోజకవర్గం మధిరలో పర్యటించిన ఆయన.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇల్లు లేని పేదల బాధలను అర్థం చేసుకొని ప్రజా ప్రభుత్వం రూ.22,500 కోట్లతో తొలి ఏడాది 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర లేదన్నారు. రాష్ట్రంలో 1.20కోట్ల కుటుంబాలు ఉంటే.. 93లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి వారికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. రూ.8వేల కోట్లతో నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు.భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలనలో పేదల కోసం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని భట్టి విక్రమార్క విమర్శించారు. రైతుభరోసా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.17,500 కోట్లు చెల్లించిదని చెప్పారు. రూ.లక్ష కోట్లతో డ్వాక్రా మహిళలకు రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం మధిర పట్టణ ప్రగతిలో మరో కీలక మైలు రాయిగా నిలిచే రూ.6.45 కోట్లతో చేపట్టిన మధిరలోని అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.




## అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయడం హరీశ్‌రావుకు అలవాటు: ఉత్తమ్

హైదరాబాద్:
మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. రైతులు బాగుంటే భారత రాష్ట్ర సమితి నేతలు ఓర్వలేకపోతున్నారా? అని ప్రశ్నించారు. “కుంగిన బ్యారేజీల్లో నీళ్లు ఎత్తిపోయాలా?అబద్ధాలను గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్‌రావుకు అలవాటు. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో రికార్డు స్థాయిలో వరి దిగుబడి వచ్చింది. కల్వకుర్తి లిఫ్ట్ ఎప్పుడు ఆన్ చేయాలో మాకు తెలుసు” అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని హరీశ్‌రావు ఆదివారం మధ్యాహ్నం విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో ఉత్తమ్ స్పందించారు.

## చరిత్ర సృష్టించిన టీమిండియా..! ఇంగ్లాండ్‌పై రెండో టెస్టులో అపూర్వ విజయం




2లో

## తెలంగాణలో 1,07,218 ఇంజినీరింగ్ సీట్లు

### - ఉన్నత విద్యామండలి ప్రకటన

హైదరాబాద్:
తెలంగాణ ఈఏపీసెట్ వెబ్ ఆప్షన్ల నమోదు ప్రారంభం నేపథ్యంలో ఉన్నత విద్యా మండలి కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఎన్ని ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి? వాటిలో భర్తీ చేసే సీట్ల వివరాలను వెల్లడించింది. రాష్ట్రంలో మొత్తంగా 171 ఇంజినీరింగ్ కళాశాలల్లో 1,07,218 సీట్లు భర్తీ చేయనున్నట్లు తెలిపింది. వీటిలో కన్వీనర్ కోటా (70శాతం) కింద 76,795 సీట్లు భర్తీ చేస్తున్నట్లు స్పష్టం చేస్తూ ప్రత్యేక జాబితాను విడుదల చేసింది.మరోవైపు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు జులై 8వ తేదీ ఆఖరి గడువు అని తెలిపింది. అడ్మిషన్ల కోసం 95,654మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారని.. 76,494మంది సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారని తెలంగాణ సాంకేతిక విద్య కమిషనర్, టీజీ ఈఏపీసెట్ కన్వీనర్ ఎ. శ్రీదేవసేన ఓ ప్రకటనలో తెలిపారు

## ప్రాణం తీసుకున్న బీటెక్ విద్యార్థిని.. కారణం ఆమె స్నేహితులే!



హైదరాబాద్:
చదువు విజ్ఞానాన్ని ఇస్తుంది. చదువు ఎలా బతకాలో నేర్పిస్తుంది. చక్కటి చదువు మంచి నడవడికను నేర్పిస్తుంది. కానీ ఆ యువతి విషయంలో చదివే మరణ శాసనం రాసింది. అవును స్నేహితుల వేధింపులే ఆమెకు శాపంగా మారాయి.

2లో..

## ‘నగరాలు’ సామాజిక వర్గానికి బీసీ ‘డి’ ధ్రువీకరణ పత్రాల జారీకి చర్యలు: మంత్రి సవిత



అమరావతి: తాడేపల్లిలో మంత్రి సవిత ను ‘నగరాలు’ సామాజికవర్గానికి చెందిన నేతలు కలిశారు. తమకు బీసీ ‘డి’ కులపత్రాలు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా అధికారులు పట్టించుకోవట్లేదని మంత్రి దృష్టికి నేతలు తీసుకొచ్చారు.
శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కృష్ణా జిల్లాల్లో నగరాలు వర్గానికి కుల ధ్రువీకరణ పత్రాలు ఇస్తున్నారని.. మిగతా జిల్లాల్లో ఇవ్వడం లేదని ఆ సామాజికవర్గ నేతలు మంత్రికి తెలిపారు. దీంతో ప్రభుత్వ పథకాలు కోల్పోతున్నట్లు ఆ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి సవిత.. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు సామాజికవర్గానికి బీసీ ‘డి’ కులధ్రువీకరణ పత్రాలు జారీ చేసేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లకు అభినందనలు: మంత్రి లోకేశ్

అమరావతి: ప్రభుత్వ విద్యకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన టీచర్లకు ఏపీ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈమేరకు ఆయన ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. ‘ప్రభుత్వ బడుల్లో తమ పిల్లలను చదివిస్తున్న టీచర్లకు అభినందనలు. ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేద్దాం. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు మధుబాబు, రాజేంద్రప్రసాద్, కరుణాకర్‌రావుకు హ్యాట్సాఫ్” అని తెలిపారు.



## శ్రీమహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలి: సీఎం చంద్రబాబు



అమరావతి: తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. తొలి పండుగగా భావించే ఈ తొలి ఏకాదశి సందర్భంగా విష్ణుమూర్తి అనుగ్రహంతో అందరికీ మంచి జరగాలని సీఎం ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు పడి, పాడి పంటలతో రాష్ట్రం శోభిల్లాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఆషాఢ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని తొలి ఏకాదశి అంటారు, ఈ ఏకాదశి నుంచే పండుగలన్నీ ప్రారంభమవుతాయని మంత్రి లోకేశ్ గుర్తుచేశారు. శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లేరోజు అని, ఈ ఆషాఢ శుద్ధ ఏకాదశిని ప్రజలంతా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. శ్రీ మహావిష్ణువు దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంతో బీసీలకు పూర్వ వైభవం: మంత్రి అనగాని



తిరుపతి: కూటమి ప్రభుత్వం రాకతో బీసీలకు పూర్వ వైభవం వచ్చిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో బీసీలకు అగ్రపీఠం దక్కుతోందని చెప్పారు. తిరుపతిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మగౌరవ సభలో సహచర మంత్రులు సత్యకుమార్, సవితతో కలిసి అనగాని పాల్గొన్నారు. మంత్రులను బీసీ నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ వెనుబడిన వర్గాల నేతల చేతుల్లో కీలక శాఖలు ఉన్నాయని చెప్పారు. కులగణన ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# సంపాదకీయం

## చెట్టునే నరకనా... మెడ కోసుకోనా?

ఆంధ్రప్రదేశ్‌లోని తోతాపురి మామిడి రైతుల హాహాకారాలు ఆ రాష్ట్ర సరిహద్దుల్ని దాటి ప్రతిధ్వనిస్తున్నాయి. కిలోకు పన్నెండు రూపాయలు కనీస ధరగా నిర్ణయించిన ప్రభుత్వం కార్యాచరణపై మాత్రం ముసుగేసింది. ఫలితంగా రెండు రూపాయలకు కూడా కొనే నాథుడు లేక రైతులు మామిడి కాయల్ని రోడ్లపై పారబోస్తున్న దృశ్యాలు దర్శనమిచ్చాయి. పారబోయడానికి మనసొప్పని రైతులు రవాణా ఖర్చులు వచ్చినా చాలని హైదరాబాద్ వంటి దూర ప్రాంత మార్కెట్లకు తరలించిన ఉదంతాలు కోకొల్లలు. తీవ్రమైన నష్టాల్లో కూరుకుపోతున్న ఈ పరిస్థితుల్లో పసిబిడ్డల్లా పెంచుకున్న చెట్లను నరికేయాలో, చేతిలో వున్న కొడవలితో మెడనే నరుక్కోవాలో అర్థం కావడం లేదంటూ ఒక రైతు వాట్సప్‌లో పెట్టిన మెసేజ్ కంటతడి పెట్టించింది. ఇదొక్క మామిడి రైతుల ఆక్రందనే కాదు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రైతులందరి ఉమ్మడి ఆవేదన ఇదే. జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు క్వింటాల్‌కు 24 వేలు పలికిన ధర ఇప్పుడు గరిష్ఠంగా ఏడు వేలు దాటకపోవడంతో మిర్చి రైతు కుదేలయ్యాడు. పత్తి ధర పదివేల నుంచి ఐదు వేలకు అంటే సగానికి సగం పడిపోయింది. అప్పుడు 18 వేల దాకా దక్కించుకున్న పొగాకు ఇప్పుడు గరిష్ఠంగా 6 వేలకు పడిపోయింది. పసుపు, కందులు, మినుములు, వేరుశనగ, మొక్కజొన్న, పెసలు, ఉల్లిపాయలు, టమాటా, మామిడిపళ్ళు, అరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్ వగైరా వ్యవసాయ ఉత్పత్తుల ధరలన్నీ సగానికి పడిపోయాయి. ఆనాటి జగన్ ప్రభుత్వం ప్రత్యేకంగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి ధరలు పతనమవకుండా మార్కెట్‌లో జోక్యం చేసుకునే విధానాన్ని అవలంబించడం సత్ఫలితాలనిచ్చి మంచి ధరలు లభించాయి. రైతన్నకు దరహాసాన్నిచ్చాయి. చంద్రబాబు ప్రభుత్వం ఆ బాధ్యతను వదిలేసింది. మొత్తంగా వ్యవసాయ రంగానికి సంబంధించినంత వరకు ఈ ప్రభుత్వం కాడి పారేసింది. జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న రైతు భరోసా కంటే అధికంగా ఇస్తానని హామీ ఇచ్చి వరసగా రెండో యేడు కూడా ఎగనామం పెట్టింది. వ్యవసాయ రంగం ఈ ప్రభుత్వ ప్రాధాన్యత క్రమంలో లేదు. తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడే కేంద్రం కట్టాల్సిన పోలవరాన్ని అడిగి తెచ్చుకొని తన కమీషన్ల ప్రాధాన్యాన్ని ఆ ప్రభుత్వం చాటి చెప్పుకున్నది. రెండోసారి అదే ప్రాధాన్యతను అమరావతి రూపంలో నిలబెట్టుకొన్నది. క్వాంటమ్ వ్యాలీ, డీప్ టెక్నాలజీ, ఏఐ వగైరాలన్నీ అమరావతి హైప్ కోసం కైపెక్కించడం తప్ప ఆచరణాత్మకమైన మాటలు కావనే అభిప్రాయం బలంగా వినిపిస్తున్నది. క్వాంటమ్ వ్యాలీకి అవసరమయ్యే ఎకో సిస్టమ్ అమరావతికి అందుబాటులోకి రావడమనేది ఒక సుదూర స్వప్నమే తప్ప ప్రభుత్వం చెబుతున్నట్టు ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు కల్పించే స్థితి అసంభవమని నిపుణులు చెబుతున్నారు. మధ్యతరగతిని మభ్యపెట్టడానికి యువతకు జోల పాడటానికి ఇటువంటి పదజాలాన్ని వెదజల్లడం బాబు కాకస్‌కు వెన్నతో పెట్టిన విద్య. ఈ జోలపాటల మాటున అమరావతిలో జరుగుతున్న అసలు కార్యక్రమమేమిటో చాలామందికి అర్థమైంది. అమరావతి పేరుతో ఇప్పటికే తెచ్చిన అప్పులే కాదు, ఇంకా అవసరమైన అప్పులు తీర్చడానికి భూములు అమ్ముతామనీ, అదో సెల్ఫ్ ఫైనాన్స్ కేపిటలనీ చెబుతూ వచ్చారు. తొలుత సమీకరించిన భూముల్లో రైతుల వాటా తీసేయగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవసరాలకు పోనూ మిగిలిన భూముల అమ్మకంతో తెచ్చిన అప్పులు తీర్చడం సాధ్యం కాదనే మాట వినిపిస్తున్నది. ఈ తత్వం బోధపడినందువల్లనే ప్రపంచ బ్యాంకు వాళ్లు ఈ మధ్య ప్రభుత్వానికి తాఖీదులు పంపారట! మీరు అమ్మబోయే భూములెన్ని? ఎప్పటిలోగా అమ్ముతారు? వాటి ద్వారా ఎంత డబ్బు సమీకరిస్తారో చెప్పండని వారు అడుగుతున్నారని సమాచారం. ఇప్పుడు కొత్తగా 45 వేల ఎకరాల భూసేకరణ ప్రయత్నాలకు రైతులు ముందుకు రాకపోవడంతో ప్రభుత్వంలో కలవరం మొదలైనట్టు కనిపిస్తున్నది. కాకస్ పరంగా ఎంత సంపాదించుకున్నా ప్రభుత్వపరంగా మాత్రం అమరావతి ప్రాజెక్టు ఒక నిరర్థక ఆస్తిగానే మిగిలిపోయే ప్రమాదముందనే హెచ్చరికలు వినబడుతున్నాయి. పోలవరం %-% బనకచర్ల ప్రాజెక్టు పేరుతో ఈ మధ్యకాలంలో బాబు ప్రభుత్వం చేస్తున్న హడావుడి కూడా కమీషన్ల స్టార్టప్ కథేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 80 వేల కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో గేమ్ ఛేంజర్ కాబోతున్నదని ఆయన చెబుతున్నారు. ఈ ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఇది పూర్తయితే ఏడు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకూ, ఇంకో 23 లక్షల ఎకరాల స్థిరీకరణకూ ఉపయోగపడుతుంది. జలయజ్ఞంలో భాగంగా ప్రారంభించి చాలావరకు పూర్తయి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఇంకో 14 వేల కోట్లు సరిపోతుందనీ, ఈ పని చేస్తే కూడా అంత ఆయకట్టు అందుబాటులోకి వస్తుందనీ చెబుతున్నారు. అటువంటప్పుడు ఏది తొలి ప్రాధాన్యత కావాలి? 14 వేల కోట్లతో పెండింగ్ పనులు పూర్తి చేయడమా? 80 వేల కోట్లతో కొత్త ప్రాజెక్టును తలకెత్తుకోవడమా? గోదావరి వరద జలాలను ఉపయోగించుకోవాలన్న ఆలోచన ఆ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అవసరమే కావచ్చు. ఈ ఆలోచన కూడా వాస్తవానికి గత ప్రభుత్వంలో వచ్చినదే. కానీ సత్వరం పూర్తి కావలసిన ప్రాజెక్టులకు పైసా విదల్చకుండా చేపట్టిన ఈ నిర్హేతుకమైన ప్రాధాన్యతాక్రమం దేన్ని సూచిస్తుంది? భారీ ప్రాజెక్టుతో భారీ కమీషన్ల దురాశతోనే ఈ రకమైన ఎంపిక చేసుకున్నారంటే తప్పవుతుందా? రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర ఇప్పించలేకపోయిన ప్రభుత్వం, ఉన్న ఊరిలోనే కల్తీలేని విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి తెస్తున్న ఆర్‌బీకేలను మూసి పారేసిన ప్రభుత్వం రైతన్నల కన్నీరు తుడవడానికి భారీ ప్రాజెక్టులను సంకల్పించిందంటే నమ్మశక్యమేనా? ఆలూ లేదు, చూలూ లేదు అన్నట్టుగా బాబు ఈ ప్రాజెక్టును పూర్తిచేసే అవకాశమే లేనప్పటికీ దీనిపై తెలంగాణలోని అధికార ప్రతిపక్షాలు సిగపట్లకు దిగడం ఒక విశేషం. చంద్రబాబుతో సాన్నిహిత్యం కారణంగానే ఆయన ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం చెప్పలేదని బీఆర్ఎస్ ఆరోపించింది. దీనిపై గత కొన్ని వారాలుగా తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరుగుతున్నాయి. ఈ పంచాయితీలో బీఆర్ఎస్ వాదానిదే పైచేయిగా ఉన్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దానికి ఇతరత్రా కారణాలు కూడా కొన్ని దోహదపడి ఉండవచ్చు. ప్రెస్‌మీట్లలో కాదు, అసెంబ్లీలో చర్చిద్దాం రండని తాజాగా కాంగ్రెస్ మంత్రులు సవాల్ విసురుతున్నారు. పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఏ ప్రాజెక్టునూ పూర్తిచేసిన రికార్డు లేని చంద్రబాబు చిటికెల పందిరిని ఆంధ్ర ప్రజలెవరూ పట్టించుకోకపోయినా తెలంగాణలో అది మంట పుట్టించడం విశేషం. ఒకపక్క అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల రూపంలో భారతీయ రైతును బలిపీఠమెక్కించే సూచనలు పొడసూపుతున్నాయి. వాణిజ్య ఒప్పందం కోసం అమెరికా విధించిన మూడు మాసాల గడువు ఈ నెల తొమ్మిదో తేదీతో ముగిసిపోనున్నది. ఈలోగా భారత్‌తో కనీసం మినీ ఒప్పందమైనా జరగాలని ట్రంప్ పట్టుపడుతున్నారు. రెండు దేశాల ప్రతినిధుల మధ్య గత వారం రోజులుగా చర్చోపచర్చలు జరుగున్నాయి. జన్యుమార్పిడి సోయాచిక్కుడు, మొక్కజొన్నలను, యాపిల్స్‌ను, డెయిరీ ఉత్పత్తులను తక్కువ సుంకాలతో భారత మార్కెట్‌లోకి అనుమతించాలని అమెరికా డిమాండ్ చేస్తున్నది. వందల ఎకరాల భారీ కమతాల్లో పూర్తిగా యంత్రాల సాయంతో, దాదాపు యాభై శాతం సబ్సిడీ ఇస్తున్న ప్రభుత్వం దన్నుతో చౌకగా వచ్చే అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు తక్కువ సుంకాలతోనే మళ్లీ మార్కెట్‌లోకి ప్రవేశిస్తే భారతీయ రైతు తట్టుకోగలడా? పైగా భారతీయ వ్యవసాయ రంగంలోకి, ఫుడ్ చెయిన్‌లోకి జన్యుమార్పిడి ఉత్పత్తులను అనుమతించకపోవడం భారత్ విధానంగా ఉంటూ వస్తున్నది.

## ప్రభుత్వం స్పందించకపోతే రైతులతో వెళ్లి మోటార్లు ఆన్ చేస్తాం

హైదరాబాద్:



కన్నెపల్లి, కల్వకుర్తి వద్ద మోటార్లను ఆన్ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నీటి విలువ తెలియని వాళ్లు పాలన సాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలపై కోపంతో రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. "మేడిగడ్డ నుంచి 73,600 క్యూసెక్కుల ప్రవాహం ఉంది. నీటిని తీసుకునే అవకాశం ఉన్నా.. ఎందుకు తీసుకోవట్లేదు?. నీటిని ఎత్తిపోసేందుకు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే 15 జిల్లాలకు సాగునీరు అందుతుంది. ఎస్సారెస్పీ కింద పంటలు వేయాలా.. వద్దా? అని రైతులు ఆలోచిస్తున్నారు.

మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తోంది. పోలవరంలో డయాఫ్రంవాల్ కొట్టుకుపోతే అక్కడికి ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు పోలేదు? ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోతే ఎందుకు రాలేదు?

### కేసీఆర్ నాయకత్వంలో కదులుతాం

కన్నెపల్లి, కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయకపోతే రైతులతో కలసి ఉద్యమిస్తాం. శ్రీశైలానికి వరద వచ్చి 36 రోజులైనా కల్వకుర్తి మోటార్లు ఆన్ చేయలేదు. రెండు రోజుల్లో శ్రీశైలం గేట్లు ఎత్తే అవకాశం ఉంది. వెంటనే ఆన్ చేస్తారో.. లేదో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఉత్తర తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సాగు, తాగునీటి ఇబ్బంది వచ్చే అవకాశం ఉంది. వెంటనే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేయాలి. కాళేశ్వరం కింద లక్షలాది ఎకరాలకు నీరు అందించాలి. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ నాయకత్వంలో కదులుతాం. అన్ని జిల్లాల రైతులతో వెళ్లి కన్నెపల్లి మోటార్లు ఆన్ చేస్తాం. పరిస్థితి తీవ్రస్థాయికి చేరకముందే కళ్లు తెరిచి రైతులకు సాగునీరు ఇవ్వాలి. కేసీఆర్ ఆదేశాలతోనే ప్రెస్‌మీట్ పెట్టాం. ఆయనే నాయకత్వం వహిస్తానని చెప్పారు. ప్రభుత్వం నీళ్లు ఇస్తే మంచిది. మోటార్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయకుంటే రైతులతో కదులుతాం. వారి ప్రయోజనాల కోసం ఎంతవరకైనా పోరాడతాం. రాష్ట్ర, రైతుల ప్రయోజనాల కోసం పోరాటం చేస్తామని కేసీఆర్ చెప్పారు." అని హరీశ్‌రావు తెలిపారు.

## ప్రాణం తీసుకున్న బీటెక్ విద్యార్థిని.. కారణం ఆమె స్నేహితులే!

మొదటి పేజీ తరువాయి

బాగా చదవడం లేదంటూ చేసిన ఏగతాళి మాటలు ఆమెను తిరిగిరాని లోకాలకు తీసుకెళ్లింది. తోటి స్నేహితురాలని చూడకుండా మాటలతో వేధించారు. ప్రాణం తీశారు. పైన ఫొటోలో కనిపిస్తున్న ఆ యువతి పేరు నిత్య. ఉండేది జగిత్యాల జిల్లా రూరల్ మండలం జాబితాపూర్‌లో. తన తోటి స్నేహితులు తనని ఎగతాళి చేశారని ఆత్మహత్య చేసుకుంది.. నిత్య హైదరాబాద్‌లోని ఓ ఉమెన్స్ కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతోంది. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్న నిత్యాను తోటి స్నేహితురాళ్లే సూటిపోటి మాటలతో వేధించారు. స్నేహితుల ఎగతాళితో మనస్థాపం చెందిన నిత్య హైదరాబాద్ నుంచి తన స్వగ్రామమైన జాబితాపూర్‌కు వచ్చింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. అప్రమత్తమైన స్థానికులు జగిత్యాల ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌కు తరలించారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది. చదువుల కోసం హైదరాబాద్‌కు పంపిస్తే స్నేహితులే వేధించి చంపేశారంటూ నిత్య కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఎవరో ఏదో అన్నారని క్షణికావేశంలో పెద్ద నిర్ణయం తీసుకున్న నిత్య తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిచ్చింది.

## సీఎం రేవంత్‌కు భాజపా లేఖ..

మొదటి పేజీ తరువాయి



### – మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

**హైదరాబాద్:**

**తెలంగాణ భాజపా అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాయడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. మోదీ సర్కార్ ఫెయిల్యూర్స్ సంగతేంటని ప్రశ్నించారు. "11ఏళ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భాజపా దేశ ప్రజలను అడుగడుగునా వంచించింది. గత 3 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రధాని విస్మరించి ప్రజల ఆశలపై నీళ్లు చల్లారు.** వాగ్ధానాలతో ఊదరగొట్టడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం, అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మీరు చేసిందేమీ లేదు. రైతులు, యువకులు, మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ.. ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది. మీ వైఫల్యాలు రాస్తే రామాయణమంత.. వింటే భారతమంత. అలాంటి మీరు మా ముఖ్యమంత్రికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉంది. గురువింద గింజ సామెతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోంది. తెలంగాణకు 11 ఏళ్లలో ఏం చేశారు? తెలంగాణకు కేంద్రం ఒక్క రూపాయి ఇవ్వనప్పుడు మీరు కానీ, ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది భాజపా ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు ఏం చేశారు? కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని 10లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని పదేళ్ల క్రితం ఇచ్చిన హామీ ఏమైంది? పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకి జాతీయ హోదా ఇవ్వకుండా మీనమేషాలు లెక్కిస్తోంది మీరు కాదా? పోలవరం ముంపుతో సంబంధం లేని 5 పంచాయతీలను ఏపీలో విలీనం చేసి భద్రాద్రి రామయ్య భూములును ఏపీకి అప్పనంగా అప్పగించింది మీరు కాదా?" అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

## రోజుకు 10 గంటలు పనిచేయొచ్చు!

మొదటి పేజీ తరువాయి

ఓవర్ టైమ్ పనిచేసే ఉద్యోగి ప్రత్యేక సందర్భాల్లో ఆరుగంటలకు మించి పనిచేయొద్దు. ఈ లెక్కన ప్రత్యేక సందర్భాల్లో ఒకరోజుకు గరిష్టంగా 12 గంటలు దాటి పనిచేసే అవకాశం లేదు. వారంలో 48 గంటల కంటే అధిక గంటలు పనిచేసినప్పుడు.. అందుకు తగిన అదనపు భత్యం చెల్లిస్తూనే.. ఒక త్రైమాసికంలో 144 పనిగంటలు దాటకూడదు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు అతిక్రమిస్తే సదరు వాణిజ్య సంస్థకు ప్రభుత్వం నుంచి అందుతున్న మినహాయింపులు, రాయితీలను ఎలాంటి నోటీసు లేకుండానే రద్దు చేస్తుంది. ఈ మేరకు రాష్ట్ర కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు.

## వీకెండ్‌లో ఫన్ కోసం వెళితే లైఫ్ రిస్క్ - వికారాబాద్ జిల్లాలో ప్రాణాలు తీసే రిసార్ట్!



వికారాబాద్ మండలం.. సర్పన్ పల్లి ఇరిగేషన్ ప్రాజెక్ట్. కానీ.. అక్కడ సాగునీటి పనుల కంటే.. ఎక్ట్రాలే ఎక్కువగా జరుగుతుంటాయి. రిసార్ట్‌ల పేరుతో అమ్యూజ్‌మెంట్ దందాకు పాల్పడుతూ పర్యాటకుల నుంచి పైసావసూల్‌కు పాల్పడుతున్నారు. అక్కడో ప్రైవేట్ రిసార్ట్.. పేరు 'ది వైల్డర్నెస్ క్యాంప్ సైట్'.. ముచ్చటైన కుటీరాల్లాంటి నిర్మాణాలు, ఏకాంతాలతో అలరించే గుడారాలు.. ఆహ్లాదకరమైన వాతావరణం రారమ్మని పిలుస్తుంటుంది. ఔటింగ్‌కు వచ్చినాళ్ల కోసం బోటింగ్ ఫెసిలిటీ కూడా ఉంది. సరదాగా గడుపుదామని వచ్చిన ఓ బీహార్ కుటుంబంలో పెను విషాదాన్ని నింపింది ఈ అందమైన రిసార్ట్. బోటింగ్ చేద్దామని ప్రాజెక్టులోకి వెళ్లి రేటా కుమారి, పూనమ్ సింగ్ అనే ఇద్దరు మహిళలు ప్రాణాలే పోగొట్టుకున్నారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ దుర్ఘటనతో ఆ రిసార్ట్ అసలు రూపాన్ని బైటపెట్టింది. టూరిజం, ఇరిగేషన్ శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఐదేళ్ల నుంచి అక్రమంగా బోటింగ్ నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇక్కడ ఏదైనా జరగరానిది జరిగితే కనీస వైద్య సదుపాయాలు కూడా లేవు. ఉన్నతాధికారులకు పెద్దమొత్తంలో లంచాలిచ్చి ఇరిగేషన్ శాఖను మేనేజ్ చేసి ఇక్కడ రిసార్ట్ నడుపుతూ.. కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ జరిగే అక్రమ బోటింగ్‌పై మీడియాలో వరుస కథనాలు వచ్చినా.. ఇరిగేషన్ అధికారుల్లో చలనం లేదు. తూతూ మంత్రంగా సోదాలు నిర్వహించి చేతులు దులుపుకున్నారు. కొన్ని రోజుల పాటు బోటింగ్ ఫెసిలిటీని నిలిపివేసినా.. మళ్లీ యథావిధిగా కొనసాగిస్తున్నారు. అసలే వర్షాకాలం.. ఆపై ఈదురుగాలులు.. కాలం చెల్లిన ఎలక్ట్రిక్ బోట్లలో లాహిరి లాహిరి.. ఇంకేముంది? మునిగిపోవుడే. ప్రాణాంతకంగా మారుతున్న ఈ పడవ ప్రయాణంపై ఓ నజర్ వేసేదెవరు? అనుమతుల్లేకుండా నడుస్తున్న అక్రమ రిసార్ట్ అంతు చూసేదెవరు? అని ప్రశ్నిస్తున్నారు స్థానికులు.

## చరిత్ర సృష్టించిన టీమిండియా..! ఇంగ్లాండ్‌పై రెండో టెస్టులో అపూర్వ విజయం

మొదటి పేజీ తరువాయి

బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. ఏకంగా 336 పరుగుల భారీ తేడాతో ఈ మ్యాచ్ గెలిచింది గిల్ సేన. లీడ్స్ లో జరిగిన తొలి టెస్టులో ఓటమికి ఈ విజయంతో బదులుతీర్చుకుంది. మొత్తం ఐదు టెస్టుల సిరీస్‌లో ప్రస్తుతం ఇరు జట్లు 1-1తో సమంగా ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుబ్‌మన్ గిల్ తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అలాగే టీమిండియా బౌలర్లలో తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 6, రెండో ఇన్నింగ్స్‌లో ఆకాశ్ దీప్ 6 వికెట్లతో సత్తా చాటారు. 600లకు పైగా పరుగుల భారీ టార్గెట్‌తో రెండో ఇన్నింగ్స్‌కు దిగిన ఇంగ్లాండ్‌ను భారత బౌలర్లు కేవలం 271 పరుగులకే ఆలౌట్ చేశారు.

జూలై 2న ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ తీసుకున్నాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌కు దిగిన భారత్ ఏకంగా 587 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ గిల్ 387 బంతుల్లో 30 ఫోర్లు, 3 సిక్సులతో 269 పరుగులు సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. అలాగే ఓపెనర్ యశస్వి జైస్వాల్ 87, రవీంద్ర జడేజా 89, వాషింగ్టన్ సుందర్ 42 పరుగులతో టీమిండియాకు పెద్ద స్కోర్ అందించడంతో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత టీమిండియా ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో గట్టి జవాబే ఇచ్చింది. కేవలం 84 పరుగులకే 5 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా హ్యారీ బ్రూక్(158), జేమీ స్మిత్ (184) పోరాటంతో 407 పరుగులు చేసి ఆలౌట్ అయింది. టీమిండియా బౌలర్లలో సిరాజ్ బుమ్రా లేని లేటు పూడుస్తూ 6 వికెట్లతో చెలరేగిపోయాడు. అలాగే ఆకాశ్ దీప్ సైతం 4 వికెట్లు పడగొట్టాడు.

ఇక మంచి లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన టీమిండియా ఈసారి కూడా భారీ స్కోర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీతో కదం తొక్కిన గిల్ రెండో ఇన్నింగ్స్‌లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడాడు. 162 బంతుల్లో 13 ఫోర్లు, 8 సిక్సులతో 161 పరుగులు చేసి మళ్లీ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కేఎల్ రాహుల్ 55, రిషభ్ పంత్ 65, జడేజా 69 పరుగులతో రాణించారు. మొత్తంగా ఇంగ్లాండ్‌కు టీమిండియా 600 ప్లస్ టార్గెట్ ఇచ్చింది. ఇక భారీ టార్గెట్‌తో మరిలోకి దిగిన ఇంగ్లాండ్‌కు ఆకాశ్ దీప్ చుక్కలు చూపించాడు. ఏ దశలోనూ ఇంగ్లాండ్ లక్ష్యం దిశగా సాగలేదు. ఈ సారి కూడా జేమీ స్మిత్ 88 పరుగులతో పోరాటం చేసినా.. టీమిండియా బౌలర్ల ముందు నిలబడలేకపోయాడు. ఇంగ్లాండ్‌కు ఓటమిని తప్పించలేకపోయాడు. స్మిత్ తప్ప మిగతా బ్యాటర్లు ఎవరూ కూడా పెద్దగా రాణించలేదు.

ఆకాశ్ దీప్ అద్భుతమైన బౌలింగ్ ముందు వాళ్లు తలొంచారు. మొత్తంగా 68.1 ఓవర్లలో ఇంగ్లాండ్ 271 పరుగులు చేసి ఆలౌట్ అయింది. టీమిండియా ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయాన్ని నమోదు చేసింది. ఏకంగా 336 పరుగుల భారీ తేడాతో ఈ విజయం సాధించింది. టీమిండియా బౌలర్లలో ఆకాశ్ దీప్ 6 వికెట్లు, సిరాజ్, ప్రసిద్ కృష్ణ, జడేజా, సుందర్ తలో వికెట్ తీసుకున్నారు. ఈ విజయంతో కొత్త కెప్టెన్‌కు తొలి విజయం దక్కింది.

# సేవకు ప్రతిరూపం ‘ పౌల్ రాజ్’

- ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా కృషి
- పేదల ఆకలి తీర్చుతున్న అల్లాడి

**జన సముద్రం న్యూస్, జూలై 6, భద్రాచలం :**

తన కోసం కాకుండా ఇతరుల కష్టాలను, ఆకలిబాదలను చూసి చలించి ఏదో ఒకటి చేయాలనే తలంపుతో పేదల కష్టాలను, ఆకలి బాధలను తీర్చేందుకు సహాయం చేయగలిగిన వారి దగ్గరకు వెళ్ళి సమస్యను వివరించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తన కోసం కాకుండా ఆపదలో ఉన్న వారికి, ఆకలితో ఉన్న వారికి సాయమందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. నీకే తినడానికి లేదు.. నువ్వు మరొకరికి సాయం చేయడమేమిటి అని విమర్శలను సైతం లెక్క చేయకుండా తన మనస్సుకు నచ్చిన పని ‘సేవ’ అని సాయం



చేసేందుకు నా వద్ద ఆర్థిక స్తోమత లేకున్నా సేవాగుణం ఉందని వినమ్రంగా చెబుతూ తనను విమర్శించిన వారిని సైతం తన విధేయులుగా మార్చుకుంటున్నారు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలానికి చెందిన మాలమహానాడు జిల్లా అధ్యక్షులు, సేవా కార్యక్రమాలకు పెట్టింది పేరైన ‘అల్లాడి పౌల్ రాజ్’ భద్రాచలం పట్టణంలోని పలువురు పేదలు, నిరాశ్రయులకు కరోనా సమయంలో సైతం అన్నదానం చేసిన గొప్పవ్యక్తి. తన శక్తి మేరకు కొంత కాలం అన్నదాన కార్యక్రమం నిర్వహించి, అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మరోపక్క అవగాహన లేని పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పిస్తూ, ఆయా పథకాలను పేదలదరికి చేరే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారు. సుమారు 20 సంవత్సరాలుగా సాగుతున్న పౌల్రాజ్ సేవా కార్యక్రమాల పరంపర ముమ్ముందు కూడా సజావుగా సాగాలంటే మనందరి సహకారం అవసరం. ఎంతో మందికి సేవా కార్యక్రమాలు చేయాలని ఉన్నా, చేసేందుకు సమయం లేకపోవచ్చు., మనస్సున్న, సమయం లేదని బాధపడే మనస్సున్న మహారాజులు ‘అల్లాడి పౌల్రాజ్’ వంటి వారికి చేయూతనందిస్తే పేద ప్రజలకు కొంతమేర వారి సమస్యలను పరిష్కారమవుతాయి. లేదా వారి ఆకలి బాధలనైనా తీర్చినవారమవుతాము.

# శ్రీ పశుపతినాథ్ శివాలయం లో ప్రత్యేక పూజలు ..

- తొలి ఏకాదశి సందర్భంగా అభిషేకాలు.
- అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి.

**జనసముద్రం న్యూస్ జులై 7 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాలయంలో) ఈ రోజు ఆదివారం శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాడ మాసం తొలి ఏకాదశి పర్వదినాన్ని




పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజలలో గణపతి పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామి కి పంచామృత అభిషేక, బిల్వార్చన, అర్చనలు నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ నూతన విశ్వావసు నామ తెలుగు సంవత్సరముల మొదటి పండగగా తొలి ఏకాదశి గుర్తింపుగా ఉన్నదని ఏకాదశి ఉపవాసములు చేసి శివ, వైష్ణవ ఆలయాలలో దర్శనాలు చేసుకొని స్వామివార్ల అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఈ సందర్భంగా తెలియజేశారు, తదనంతరము ఆలయమునకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేసి వేదఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి సభ్యులు రాయబారపు అనంతరాములు, విజయశ్రీ, అంబాల ప్రవీణ్, ఉడుత ప్రసాద్,మమత భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ మున్సిపాలిటీలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి

- ముఖ్యఅతిధిగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.07)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయన విగ్రహానికి మేడ్చల్ నియోజకవర్గం



కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు,మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్.స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా, రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీమన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ ప్రాంగణంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో

- మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రంలోని కృషి ఐటిఐ ప్రాంగణంలో దరిపల్లి ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో 06/07/2025 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు భువనగిరి మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి



గోపాల్ మరియు సభ్యులు గుమ్మడి రమేష్, చిన్నగారి కృష్ణ, ఆధ్వర్యంలో నూతన మండల కన్వీనర్ సిలివేరు నరసింహ, కో-కన్వీనర్ ఎదునూరి నరేష్ మరియు కొయ్యడ లక్ష్మయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు భువనగిరి మండల కమిటీ సభ్యులుగా సిలివేరు చిన్న నరసింహ, దొమ్మాటి శ్రీశైలం, తాడూరి సత్యం, సిలివేరు అశోక్ దొమ్మాటి మహేష్, తాడూరి పాండు, తాడూరి మల్లేష్, నానంచెర్ల వెంకటేష్, నానంచెర్ల బాలలింగం, నానంచెర్ల వెంకటేష్ కుమ్మరి కులాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని ప్రమాణం చేసినారు. ఈ కార్యక్రమంలో చిన్నగారి బలరాం, తాడూరి ఆంజనేయులు, తాడూరి గణేష్, తాడూరి రాజ్ కుమార్, గుమ్మడెల్లి భాస్కర్, తాడూరి సత్యనారాయణ, గంగదారి జంగయ్య, తాడూరు బాల శంకర్, తాడూరి మధు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కామ్రేడ్ కాల్వ నర్సయ్య యాదవ్ 6వర్ధంతి వేడుకలు

**జన సముద్రం న్యూస్ భీమారం జూలై 7:**

భీమారం ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వ్యవస్థాపకులు యాదవ సంఘం జాతీయ నాయకులు స్వర్గీయులు కాల్వ నరసయ్య యాదవ్ , 6 వర్ధంతి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ, స్వర్గీయులు కాల్వ నరసయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్వర్గీయులు కాల్వ నరసయ్య యాదవ్ యాదవ జాతిలో పుట్టడం ఎంతో అదృష్టం మచ్చలేని మనిషిగా గొప్ప నాయకున్ని కోల్పోయిన మన రాష్ట్ర యాదవ సంఘం నాయకులకు తీరనిలోటు అని తెలంగాణ రాష్ట్రంలో గొల్ల కురుమలకు అనేక




సేవలు చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి గొల్ల కురుమల సమస్యలు తీసుకువెళ్లి గొర్రెల స్కీమ్ పెట్టేవరకు అహర్నిశలు శ్రమిస్తూ నిద్ర ఆహారాలు లేకుండా నిత్యం గొల్ల కురుమల ప్రజల అభివృద్ధి వే లక్ష్యంగా జీవితం అంకితం చేసిన మన ప్రియతమ నాయకుడు స్వర్గీయులు కాల్వ నర్సన్న యాదవ్ ఇవే మా ఘన నివాళ్లు అని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం చెన్నూర్ నియోజకవర్గం అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండే మల్లేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి కేశవేణి సత్యనారాయణ యాదవ్ ఉపాధ్యక్షులు దారవేణి తిరుపతి యాదవ్. రమేష్ యాదవ్ నాయకులు పాల్గొన్నారు

# యాంటీ రాబీస్ వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**




ప్రపంచ జూనోసెస్ డే ( డబ్ల్యూ ఓ ఆర్ ఎల్ డి జెడ్ ఓ ఓ ఎన్ ఓ ఎస్ ఈ ఎస్ డి ఏ వై. ) సందర్భంగా షాద్ నగర్ ఏరియా వెటర్నరీ ఆసుపత్రి నందు నిర్వహించిన యాంటీ రాబీస్ వాక్సినేషన్ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి, ముక్కంటి రాజ్,కె సునీత, వంశీ కృష్ణ రెడ్డి వెంకటేష్,కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,ఫరూఖ్ నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అందే మోహన్ ముదిరాజ్,మురళీమోహన్(అప్పి) మహబూబ్, దిలీప్,సాయి కుమార్, సాయిలు ,ముబారక్ అలీ ఖాన్,తుపాకుల శేఖర్, మణికంఠ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యాంప్రసాద్ జయంతి సందర్భంగా వేంపేట్ గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



జగిత్యాల జిల్లా మెట్పల్లి వేంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ ( పూర్వ జన సంఘ్ పార్టీ) వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీగారి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. సందర్భంగా బిజెపి మెట్పల్లి మండల ఉపాధ్యక్షులు నలిమెల నర్సింహరెడ్డి మాట్లాడుతూ 1951 లో ఏర్పడిన పార్టీ కేవలం రెండు ఎంపీ సీట్లతో మొదలై అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం మోడీ సారథ్యంలో కేంద్రంలో వరుసగా మూడుసార్లు విజయం సాధించి ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందన్నారు. సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు గాజంగి రామస్వామి, మండల కార్యవర్గ సభ్యులు బింగి నటరాజ్, బూత్ కమిటీల అధ్యక్షులు గడ్డం సాయి రెడ్డి, పల్లికొండ గంగ నర్సయ్య, కార్యకర్తలు జోగ హరీష్, పెద్ది శ్రీనివాస్, గాండ్ల నర్సారెడ్డి, పెంటపర్తి శంకర్, కమటాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ఐక్యతకు ప్రతీక మొహర్రం పండుగ. దర్శించారు తాజ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**





మొహరం పర్వదినాన్ని పరిష్కరించుకొని జగిత్యాల పట్టణంలో పిరులను దర్శించుకున్న జిల్లా తాజ మాజీ తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ . సందర్భంగా మాట్లాడుతూ త్యాగనిరతికి, సహనానికి మొహర్రం ప్రతీక,రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు, హిందువులు కలిసి నిర్వహించే పీర్ల.ఊరేగింపు తెలంగాణ ప్రజల మధ్య సఖ్యతను, ఐక్యతను, గంగా.జమునా తెహజీబ్‌ను చూపే సందర్భం అని అన్నారు. పవిత్ర మొహర్రం పర్వదినం సందర్భంగా శాంతి, సౌభాగ్యం, మత సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున అందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేష్ బిఆర్ఎస్ నాయకులు శీలం ప్రవీణ్ వెంకటేశ్వర్ రావు అనురాధ లక్ష్మి రిజ్వాన్ గంగిపెల్లి వేణు ప్రతాప్పవన్ పెదం గంగాధర్ నీలి ప్రతాప్ సన్నిత్ రావు బాలే చందు రాజేష్ గాజుల శ్రీనివాస్ ఫాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన మహబూబాబాద్ డా భూక్యా మురళీ నాయక్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 7**



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డ్ జమండ్లపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అనంతరం ఈ నెల 08న జరిగే బహిరంగ సభను నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు అనంతరం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ జిల్లా అధ్యక్షుడికి మున్నూరు కాపు సభ్యుల సన్మానం..

**కోరుట్ల నియోజకవర్గం, (జూలై.07)**
**(జనసముద్రం న్యూస్ ):**



మెట్‌పల్లి పట్టణంలోని ఇటీవల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పట్టణానికి చెందిన రాచకొండ యాదగిరి బాబు ను మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు సంఘ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు తోట ప్రసాద్, దోనికేల నవీన్, దోమకొండ రమేష్, ఆగ సురేష్, ఉసికేల లక్ష్మణ్, తోట శివకుమార్, జైపాల్, జంగిటి గంగాధర్, గోల్కొండ నాగరాజు, గుర్రాల రాజేష్, నునుగొండ చంద్రమోహన్, దికొండా చంద్రశేఖర్, దుమ్మటీ శంకర్, షేర్ వేణు, రామ్ రెడ్డి, శివన్నోళ్ళ రాజు, గుర్రాల కిషన్, శిల్ప నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ కు మోచి సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**కోరుట్ల నియోజకవర్గం, (జూలై.07)**
**(జనసముద్రం న్యూస్ ):**




మెట్‌పల్లి పట్టణంలోని దేశ రక్షణకై ఆర్మీలో 17సం,లుగా దేశానికి రక్షణగా సేవలు చేసి నాసిక్కులో పదవి విరమణ చేసి నేడు స్వగృహానికి విచ్చేసిన భారత జవాన్ శ్రీ బోర్రోల్ల రాజేష్ కు మోచి సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనములో ఘనంగా పూలమాల శాలువాతో సత్కరించడం జరిగింది అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బైరీ రాజేశ్వర్ గౌరవాధ్యక్షులు చింతకింది భూమయ్య,నారాయణ సాయిచందు,ప్రకాష్, శ్రీనివాస్, శోభన్,శ్యామ్ రాజేష్.సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ లో జులై 8న జరిగే మహా సభను విజయవంతం చేయగలరు..

● ఎమ్మెల్యే డా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 7





మహబూబాబాద్ పట్టణ భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగజ్జీవన్ రామ్ వర్థంతి సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన.. మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ భారత దేశం ఉప ప్రధాని స్వతంత్ర సమర యోధుడు సమాజ నిర్మాత బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతిని నేడు మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోనీ మదర్ తెరిసా సెంటర్లో వున్న విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.. గాంధీజీ చేత అమూల్య భారత రత్నగా పిలువబడే బాబు జగ్జీవన్ రామ్ సామాజిక వివక్ష, అసమానతలు లేని ఒక స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య, సమాజ నిర్మాణం కోసం తన జీవితాంతం కృషిచేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక మూడు దశాబ్దాలకు పైగా కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా పనిచేసి మచ్చలేని నాయకుడిగా ఆదర్శ జీవితం గడిపారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కరణోద్యమనేత బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. మారుమూల బీహార్ రాష్ట్రంలో వారు 1932 వ సంవత్సరంలో దళిత గిరిజన కు జరుగుతున్న అంటారని తన్నని చూసి వారు స్థాయిలో నుండి దళిత గిరిజన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రావు ఉద్యమాన్ని తీసుకువచ్చారు... దళితులు అని చెప్పుకునే స్థాయి నుండి...వారి భారత దేశానికి రక్షణ శాఖా మంత్రి గా భారత దేశ ఉప ప్రధానిగా సేవలు అందించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావు మన కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ సీలింగ్ యాక్ట్ పెట్టీ దళితులకు 5 ఎకరాల భూమి ఇచ్చిన ప్రభుత్వం అంటే అంది కాంగ్రెస్ పార్టీ దళితులలో కొన్ని ఉప కులాలుగా విభజించి ప్రతి ఒక్కరికి సమానంగా న్యాయం జరగాలని చట్టబద్ధంగా చట్టాలు తీసుకొచ్చి వారికి ఉన్నత స్థాయిలో ఉండేలా వారికి అవకాశాలు ఇచ్చిన పార్టీ అంటే ఆది కాంగ్రెస్ పార్టీ.. అదేవిధంగా కులగణన ఎస్సీ రిజర్వేషన్ చేసిన పార్టీ అంటే ఆది కాంగ్రెస్ పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు మానుకోట నియోజకవర్గంలో జులై 8న జరిగే మహా సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు,వివిధ సంఘాల నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి 3వ వారం జానమాల కార్యక్రమం

● ముఖ్యఅతిథులుగా తాజా మాజీ ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.07) జనసముద్రం న్యూస్





బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 3వవారం జనమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండమడుగు గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విదానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి, ఈ జనమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రజలందరూ ఈ జానమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండమడుగు ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాడిగల్ల బాబు,మాజీ ఎంపిటిసి కడెం చంద్ర శేఖర్,ఎంఆర్పిఎస్ బీబీనగర్ మండలం మాజీ అధ్యక్షులు మోల్గరం పాండు,చిన్నగల్ల అశోక్,దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్లు బుశపాక మల్లేశ్,దేశం శ్రీనివాస్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు మోల్గరం బాల్ నర్సింహ,ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు చిన్నగల్ల నరేందర్,ఎరుకల సంఘం జిల్లా నాయకులు కూతాడి యాదగిరి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల పాండు గౌడ్,ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు కాడిగల్ల భూపాల్,చిలుకగూడెం మహంకాళి,మంద భూపాల్,బొడ్డు శివ బాబు,మంద భాస్కర్,ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి,నాయకులు కాడిగల్ల చిల్కయ్య,చిల్కగూడెం పుష్ప రాజు,మంద నందు,మంద ఆనంద్,మోల్గరం భరత్,కాడిగల్ల గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి నియోజకవర్గం ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పై వచ్చే అసత్య ప్రచారాలు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయలు నుండి తప్పుకుంటామని

● చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి తెలిపారు.

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూలై 7



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోడా ఎమ్మెల్యే ఎవరూ అని నిరూపించాలని, ఇసుక, మట్టి, దందాలు ఎవరూ చేసేరు, అనేది నిరూపించాలి డిమాండ్ చేసేరు. 2 సంవత్సరాలుగా అమెరికా నుండి వచ్చారని, వారి పిల్లలతో సరదాగా పది రోజులు గడుపుదాం అని వెళ్ళిరాని, సోమవారం నాడు వస్తున్నారని, తెలిపారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చింతలపూడిలో లేరు అని అందరూ గమనించగలరు అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాచారం ఇచ్చి అమెరికా వెళ్లేరు అని తెలిపారు. అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం బోడ నాగ భూషణం మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే అంటే అందరకి లోకువ అని, ఇష్టంనుసారంగా ప్రచారం చేస్తే చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ తాటి అప్పారావు లింగపాలెం మండలం అధ్యక్షులు చలపతిరావు, అసత్య ప్రచారాలను ఖండించారు. ఈ కార్యక్రమం లో దేవా, మాజీ ఎంపీటీసీ రాజా, సత్తిబాబు, గాపూర్, శేషగిరిరావు, రమేష్, తాటి సింహ, ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ

జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 6,



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం గ్రామంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలోని కల్పవృక్షం వృద్ధాశ్రమంలో వృద్ధులకు బిర్యానీ పేకట్ల పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వరల్డ్ బిర్యాని డే సందర్భంగా సింహపురి గ్రూపు ఆఫ్ హెూటల్స్ సౌజన్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరాదరణకు గురి అయిన వృద్ధులను ఆదరించడం ఆకలి తీర్చడం దేవుని సేవతో సమానంగా నిలుస్తుందని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మాజేటి సత్యనారాయణ పేర్కొన్నారు. వృద్ధులకు ప్రతి సంవత్సరం వివిధ ప్రత్యేక దినాలలో పౌష్టికాహారాన్ని సమకూరుస్తున్నందుకు హెూటల్స్ ప్రొప్రైటర్ మన్నే వెంకటరత్నం చౌదరిని క్లబ్ సభ్యులు అభినందించగా వృద్ధులు ఆశీర్వచనాలు అందజేశారు. హమాలి జట్టు సభ్యులకు, రిక్షా పుల్లర్స్ కి, పంచాయతీ వర్కర్స్ కి కూడా పౌష్టికాహారాన్ని అందజేశారు.

## ఇంధన్ పల్లి ఎఫ్ఆర్ ఓగా శ్రీధరచారి

జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం




మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ఇంధన్ పల్లి రేంజ్ లో నూతనంగా నియమితులైన ఎఫ్ఆర్ఓ శ్రీధరచారి ఈరోజు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల నరికివేత,అటవీ భూముల ఆక్రమణ మరియు అడవులను సంరక్షించడంలో ముందుంటాని ఆయన అన్నారు. అడవులలోని వన్యప్రాణులను వేటగాళ్ళ బారి నుండి కాపాడి,వాటి ఆవాసాలను పరిరక్షించడంలో తమవంతు కృషిచేస్తామన్నారు. అటవీ ఉత్పత్తులను సేకరించే స్థానిక ప్రజలకు,అడవిని ఎలా కాపాడుకోవాలో అవగాహన కల్పిస్తానన్నారు. నూతన ఎఫ్ఆర్ఓకు కార్యాలయ అధికారులు,సిబ్బంది అభినందనలు తెలిపారు.

## శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో కృష్ణాష్టమి వేడుకల కరపత్రాల ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.07) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని మహదేవపురం గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం నందు తేది.16.08.2025 శని వారం రోజున నిర్వహించు కృష్ణాష్టమి వేడుకల కరపత్రమును దేవాలయ ధర్మకర్తల మండలి దేవాలయ చైర్మన్ కావడపు శివారెడ్డి,మాజీ చైర్మన్ దండెం ప్రభాకర్,కందాడి బాల్ రెడ్డి,టీజీ జస్వంత్ సింగ్,చెవుల పద్మారెడ్డి,దండెం రవీందర్,మునిగాల కొండల్,పూజారులు శ్రీమన్నారాయణ,శ్రీరామ్,ఈఓ రుద్ర వెంకటేష్,భాస్కర్ రెడ్డి,గ్రామ పెద్దలు మరియు భక్తుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగినది.

## ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధియే లక్ష్యం : సీఐ వెంకటేశ్వరరావు.

జన సముద్రం న్యూస్, పినపాక, జులై 7.



జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పినపాక మండల పరిధిలోని పిట్టతోగు గుత్తికోయ గ్రామాన్ని సీఐ వెంకటేశ్వరరావు, ఉమేష్ చంద్ర నగర్ గ్రామాన్ని ఎస్సై సురేష్ ఆదివారం సందర్శించారు. వలస ఆదివాసీ ప్రజలు నివసిస్తున్న గ్రామంలలో మలేరియా, డెంగీలాంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉండడంతో వారికి వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధికి కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని సూచించారు. అనంతరం అక్కడ బడి ఈడు గల పిల్లలకు పలకలు,నోటు పుస్తకాలు అందించారు. అనారోగ్య సమస్యలు ఉంటే పరీక్షల కోసం జానంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం భూమి పూజ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.07) జనసముద్రం న్యూస్




ఘటకేసర్ మున్సిపాలిటీ పరిధిలో లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం వారి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డితో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఘట్కేసర్ సహకార బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి,మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్,మాజీ సర్పంచ్ బండారి దాసు గౌడ్,అబ్బసాని యాదగిరి యాదవ్,సహకార బ్యాంకు డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పసి పాపను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

● కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా

కోరుట్ల నియోజకవర్గం,(జూలై.07)(జనసముద్రం న్యూస్ ):



మెట్ పల్లి: మానవత్వం మంట కలిసిపోయి సభ్య సమాజం నిద్రపోయేలా కోరుట్ల పట్టణంలో అన్యం పుణ్యం తెలియని ఐదేళ్ల పసిపాప ఆకుల .హితీక్ష ను దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. ఆదివారం విలేకరులతో పాషా మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారిని పాశవిక హత్యకు గురి చేసిన మానవ మృగం ఎవరో గుర్తించి ఇలాంటి అమానుష ఘటనలు పునరావృతం కాకుండా, చిన్నారులు, ప్రజలు భయభ్రాంతులు లేకుండా జీవించే ప్రశాంతమైన సమాజం కోసం పోలీసులు శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని నేరస్తుడు ఇంతటి వాడైనా వారిని కఠినంగా శిక్షించాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా అన్నారు అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులైన ఆకుల రాము కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు

## జన్నారం పట్టణ కేంద్రంలో ఘనంగా బాపు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

● నిర్వహించిన దండోరా, ఎమ్మార్పీఎస్ నాయకులు

ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ జూలై 07



జన్నారం మండల కేంద్రంలో ఆదివారం రోజునఅంబేద్కర్ విగ్రహం వెనకాల బాబు జగ్జీవన్ జయంతి వేడుకలను తెలంగాణ మాదిగల హక్కు దండోరా, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడుకూరి రాజు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో దళితరత్నఅవార్డు గ్రహీత తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండుకూరిరాజు,టి ఎం హెచ్ డి జిల్లా నాయకులు లింగంపెల్లి రాజలింగం ,టి ఎం హెచ్ డి ఖానాపూర్ ఇంచార్జి కె ప్రశాంత్, మండల (ఎంఆర్పిఎస్) ప్రధాన కార్యదర్శి ఉపసర్పంచ్ జంగం రవి, మండల సీనియర్ నాయకులు దుమల్ల ఎల్లయ్య, ప్రచార కార్యదర్శి ముల్కల రమేష్, జిలకర హరీష్, నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున మొహరం నిర్వహించారు.

జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి.
జులై.07.
త్యాగానికి ప్రతీక మొహరం, మొహరం మాసం పది రోజులు సందర్భముగా పమిడిముక్కల మండలం అలినఖిపాలెం లో బుధవారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున మొహరం నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి ప్రతీక మొహరం ప్రాణ త్యాగం చేసిన కర్బలా అమరవీరులను స్మరించుకోవటమే మొహరం. దుర్మార్గపు పాలనకు వ్యతిరేకంగా పోరాడి ధర్మం వైపు నిలిచిన వారి ప్రాణం త్యాగానికి ప్రతీక మొహరం నిర్వహించారు.పది రోజులు భాగంగా మౌలానా సయ్యద్ సైఫ్ ఆబెది



గురువు ఆధ్వర్యంలో ఇమామ్ హుస్సేన్ మరియు కుటుంబ సభ్యుల గురించి ఉపన్యాసాలు వినిపించారు. పదవరోజు ఇమామ్ హుస్సేన్ కమిటీ సంఘం పెద్దల ఆధ్వర్యంలో కర్బలా స్ఫూర్తి నిర్వహిస్తూ 10వ రోజు (ఆశురా) రోజు మొహరం పర్వదినం రోజున షియా మతస్తులు శోక గీతాలు ఆలపిస్తూ యా హుస్సేన్, యా అబ్బాస్ అంటూ చిన్నారులు, యువకులు, పెద్దలు, జంజీర్లు, బ్లేడ్లతో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ చెస్ట్ బీటింగ్ లో పాల్గొన్నారు.మాతం నిర్వహిస్తూ గ్రామంలో పీర్లను ఊరేగించారు. హుస్సేనీ కమిటీ లో మత గురువు సయ్యద్ సైఫ్ ఆబెది ప్రత్యేక ప్రార్థనలు జరిపించారు. హుసైని కమిటీ అధ్యక్షుడు మిర్జా జైనుల అబేద్దీన్ కార్యదర్శి మీర్జా నజరే హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మిర్జా మాజేద్ రజా మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.

# డౌనూరు ప్రభుత్వ వైద్యుని సన్మానించిన వైసీపీ నాయకులు

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది జూన్ 7
అల్లూరి సీత రామ రాజు జిల్లా కొయ్యూరు మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పిహెచ్సి) నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె. వినయ్ కుమార్ ని జడ్పీటిసి సభ్యులు శ్రీ వార నూకరాజు మరియు డౌనూరు సెగ్మెంట్ ఎంపిటిసి, వైఎస్సార్సిపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీ బిడిజన అప్పారావు మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ



సందర్భంగా.డాక్టర్ వినయ్ కుమార్ కి శాలువా కప్పి, సగర్వంగా పరిచయం చేసుకోవటం జరిగింది. డౌనూరు సెగ్మెంట్ పరిధిలోని గ్రామాలలో పర్యటించి, ప్రజలకు అందుబాటులో ఉండాలని, రోగులకు వైద్యం అందించాలని డాక్టర్ వినయ్ కుమార్ ని కోరారు. అంతేకాకుండా, ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సందర్భంగా, వైసీపీ స్థానిక సీనియర్ నాయకులు పంద్రా గంగరాజు ప్రజాప్రతినిధులు డాక్టర్ వినయ్ కుమార్ సేవలు సమర్థవంతంగా అందించాలని కోరారు.

## ముసలి రెడ్డి గారి పల్లె లో చక్రాల శేషయ్య సతీమణి పరామర్శించిన మాజీ సర్పంచ్ ఉరగాయల మురళీమోహన్ రెడ్డి

చిట్లూరు జనసముద్రం న్యూస్ జులై 7

చిట్లూరు గ్రామంలో ముసల్ రెడ్డి గారి పల్లె నివాసం ఉంటున్న చక్రాల శేషయ్య సతీమణి అనారోగ్యంతో బాగోలేక విశ్రాంతి తీసుకుంటె విషయం తెలుసుకున్న చిట్లూరు గ్రామ మాజీ సర్పంచ్ ఉరగాయల మురళీమోహన్ రెడ్డి వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులేసు మల్లేపు రవి ప్రసాద్ రామచంద్రపు సతీష్ కుమార్ చిట్లూరు ఓబులేసు పాల్గొన్నారు

## ఈనెల 8న శ్రీశైలం గేట్లు ఓపెన్!



జనసముద్రంన్యూస్, జూలై 7
ఏపీలోని శ్రీశైలం రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1.88 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కావడంతో అధికారులు గేట్లు తీయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుత నీటిమట్టం 878 అడుగులుగా ఉండగా, పూర్తి సామర్థ్యం 885 అడుగులు. ఈ నేపథ్యంలో జూలై 8, 9 తేదీల్లో క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నారు.

## సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి సారెలు తో నైవేద్యం.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 7
ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం లక్ష్మీపురం గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర మరియు గోపాల జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవంలో దశావతారంలో భాగంగా ఆదివారం నాడు పదవరోజుగా శ్రీ కల్కి అవతారంలో స్వామివారిని అలంకరించారు నైవేద్యానికి చుట్టుపక్కల గ్రామస్తులు ఒక్కొక్కరు ఒక్కో రకంతో స్వీట్లు, ఫ్రూట్స్ స్వామివారికి నైవేద్యం గా పెట్టారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 18, 19, 20 వార్డులలో జరిగిన "సుపరి పాలనలో తొలి అడుగు" - ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మనందరెడ్డి

జనసముద్రంన్యూస్, జూలై 7, మాచర్ల

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 18,19,20వ వార్డులలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెస్ ఆడటం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత మెరుగుపడుతుంది



జనసముద్రంన్యూస్, మాచర్ల , జూలై 7
చదరంగం (చెస్) ఆడటం వల్ల విద్యార్థినీ, విద్యార్థులలో ఏకాగ్రత మెరుగవుతుందని మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అన్నారు. శనివారం స్థానిక బిఎస్సార్ కళ్యాణ్ మండపంలో పల్నాడు చెస్ అకాడమీ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సహకారంతో యు-15 చద రంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వాసవి క్లబ్ జోన్ చైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ చెస్ ఆడటం వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. చెస్ పోటీల వల్ల విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకుంటారన్నారు. చెస్ ఆడటం వల్ల విద్యార్థుల్లో మేథోసంపతి పెరుగుతుందనీ, మానసికంగా విద్యార్థులు దృఢంగా ఉంటారన్నారు. చెస్ పోటీలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని అన్నారు. ఈ పోటీలలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు 200మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు భవనాసి రవితేజ, కార్యదర్శి బత్తుల వీరబ్రహ్మం, కోశాధికారి బచ్చు రాజ్ కుమార్, ఫాస్ట్ రీజియన్ ఛైర్మన్ మేడం నాగే శ్వరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ తిరివీధి వెంకట నాగేశ్వరరావు, చుండూరు సత్యనారాయణ, చెస్ కోచ్ కిరణ్, జర్నలిస్ట్ పాపారావు, వీరాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## చావిడులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

- పెద్ద పీర్ల చావిడు ఇనుపగేటు నిర్మాణానికి 70వేలు, చిన్న పీర్ల చావిడు ఖర్చుల నిమిత్తం 40వేలు సాయం

జనసముద్రంన్యూస్, జూలై 7, మాచర్ల
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని ముస్లిం సోదరులకు ఇచ్చిన హామీ మేరకు పాతూరులోని పెద్ద పీర్ల చావిడుకు ఇనుప గేటు నిర్మాణానికి రూ. 70 వేలు ఆర్థిక సాయం మరియు జెండా చెట్టు చిన్న పీర్ల చావిడు ఖర్చుల నిమిత్తం రూ. 40 వేలు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆర్థిక సాయం చేయడం




జరిగింది. మొహరం పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చావిడిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గో సంరక్షణ పథకం ట్రస్ట్ కి విరాళం.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 7
ద్వారకాతిరుమల మండల ప్రతినిధి .

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి గో సంరక్షణ పథకం సూరేపల్లి వాస్తవ్యులు వట్లపట్ల గాంధీ అన్న సూర్యావతి దంపతులు 1,00,011/-రూపాయలు శాశ్వత విరాళముగా ఆదివారం నాడు శ్రీ స్వామివారి దేవస్థానం డిప్యూటీ కార్య నిర్వహణాధికారి కి అందజేశారు అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపారు తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.

## కారు ఢీకొని స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 7:-

చింతపర్తి వద్ద కారు ఢీ కొని డెయిరీ కార్మికుడికి తీవ్ర గాయాలు అయినట్లు వాల్మీకిపురం ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మండలం లోని చింతపర్తి గ్రామం, గండబోయుని పల్లికి చెందిన రెడ్డిశేఖర్ (26) చింతపర్తి సమీపంలోని ఓ పాల డెయిరిలో పనిచేస్తాడు. రాత్రి షిఫ్ట్ ముగించుకుని ఇంటికి బయలుదేరి బైక్ లో వెళుతుండగా, కారు ఢీ కొట్టి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని వెంటనే ఓ ప్రైవేట్ వాహనములో తిరుపతి రుయాకు తరలించారని తెలిపారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## ఒంటిమిట్టలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

ఒంటిమిట్ట జన సముద్రం న్యూస్ జులై 7
ఒంటిమిట్ట లో పేదలకోసం అన్న క్యాంటిను ఏర్పాటు చేయాలని ఒంటిమిట్ట టి.డిపి. సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, కరీముల్లా, ఎస్.సిసెల్ సభ్యులు %జ%యం. పెద్ద సుబ్బయ్య, యం. వెంకటయ్య, బి. గోవిందు ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రభద్రాద్రి గా పేరున్న ఒంటిమిట్టకు ఇతర ప్రాంతాలనుండిరోజు వందలమంది యాత్రికులు వస్తూంటారని, వారికీ, స్థానిక పేదలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని కాబట్టి ఒంటిమిట్టలో అన్నాక్యాంటిన్ ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## మొహరం పండగ సందర్భంగా చిట్లూరు ఖాదరవల్లి ఇచ్చిన విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి...

రామాపురం జన సముద్రం న్యూస్ జులై 07

రామాపురం మండలం, చిట్లూరు గ్రామంలో ముస్లింల ప్రతిష్టాత్మక మొహరం పండుగను పురస్కరించుకొని రాముడన్న అభిమాని ఖాదరవల్లి ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు.. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తును పాల్గొన్నారు...

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి..

రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 07-


రాయచోటి పట్టణం పీ సీ ఆర్ గ్రాండ్ నందు జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రివర్యులకు అధ్యక్షుడు పెడబల్లి శివారెడ్డి మరియు సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు....

## రెవిన్యూ శాఖలో ఉండే అన్ని సమస్యలకు త్వరలోనే పరిష్కారాలు ...

- క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..



రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై,07:-
రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు మరియు ప్రజల ఇచ్చిన అర్జీలు స్వీకరించి, వారి సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలను సూచించారు....

## టీడీపీ సీనియర్ నాయకులు మడితాటి రాజారెడ్డి భౌతికకాయానికి ఘన నివాళులర్పించిన మంత్రి మండిపల్లి

- రాజారెడ్డి అంత్యక్రియలలో పాల్గొన్న.. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి జనసముద్రం న్యూస్ జులై 07-
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు మడితాటి రాజారెడ్డి హఠాన్మరణం పట్ల రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన భౌతికకాయానికి ఘన నివాళులర్పించి, వారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. రాయచోటి మండల అభివృద్ధిలో ఆయన అజరామరమైన పాత్ర పోషించారని, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు...

## జన సంద్రముగా మారిన శ్రీవారి క్షేత్రం .



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జులై 7
ద్వారకాతిరుమల మండల ప్రతినిధి
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చిన్న వెంకన్న ఆలయంలోనికి భక్తులు రద్దీ తొలి ఏకాదశి కావడంతో ఆదివారంనాడు అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు శ్రీవారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతుంది శ్రీ వైకుంఠ క్యూ కాంప్లెక్స్ 5 కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి ఆలయానికి వచ్చిన భక్తులు ముందుగానే కేశఖండశాలలో మొక్కుబడులు తీర్చుకున్నారు దర్శనానంతరం వారంతా స్వామివారి ఉచిత అన్న ప్రసాదం గంటలు తరబడి వేచి ఉండి మరి స్వీకరించారు అలాగే స్వామివారి నిత్య కళ్యాణం లో 136 జంటలు పాల్గొన్నారు భక్తులు ప్రసాదాలు కౌంటర్ దగ్గర బారుల తీరిన భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలు శోభను సంతరించుకున్నాయి అలాగే ఆలయ అధికారులు భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు

# మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు...






**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 7**

మై భారత్ వాలంటీర్స్ సాయి సింగ్ తివారి మడకం స్వాతి నిర్వహణలో జంగారెడ్డిగూడెం సూర్య డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులతో మేరా యువభారత్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా సామాజిక సేవకులు కేఎల్ఎన్ కుమార్ , ముఖ్య వక్త గా కుశల ఫౌండేషన్ అధ్యక్షులు కొప్పాక శ్రీనివాసరావు హాజరైనారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ ధన కుమార్ విద్యార్థులకు యువశక్తి, చదువు పట్ల ఆసక్తి, కుటుంబ గౌరవం, వ్యక్తిత్వ వికాసం అని అంశాలపై సమగ్రంగా వివరించారు. వారి ప్రసంగంలో తల్లిని గౌరవించాలి తల్లిని దూషించిన వాడు ఏనాడు ఉన్నతికి రాడు. తండ్రిని గౌరవించాలి గురువులను గౌరవించాలి. ఒక అమ్మాయి కానీ ఒక అబ్బాయి గాని చెడు వ్యసనాలకు కానీ చెడు ఆలోచనలకు గాని ప్రభావితమై చేసిన తప్పిదాల వల్ల ఆ కుటుంబ కీర్తి, కుటుంబ అభివృద్ధి ధ్వంసం అవ్వడంతో పాటు సమాజం మీద కూడా ప్రభావం పడుతుంది. కాబట్టి యువత యువశక్తి దేశ పునాదులపై బలంగా ఉండాలి కాబట్టి జీవితంలో తమ కెరియర్ భవిష్యత్తుపై దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి, విద్యార్థినిలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఒక దశలో విద్యార్థులు వారి ప్రసంగంలో కన్నీళ్లు కూడా ఆపుకోలేకపోయారు. అలాగే ముఖ్య వక్త కొప్పాక శ్రీనివాసరావు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జీవిత విశేషాలు, వారు ఈ దేశం పట్ల చూపిన విధేయత జాతీయభావము , స్వతంత్రం వచ్చిన తర్వాత ఏ రకంగా దేశం కోసం ప్రాణత్యాగం చేశారు అనే విషయాలు వివరించారు. ముఖ్యంగా నాటి ప్రభుత్వం కాశ్మీర్ విషయంలో పూర్తిస్థాయి చర్యలు తీసుకోలేక అది ఒక జఠిలమైన సమస్యగా ఉంచి కాశ్మీర్ వెళ్లాలంటేనే పర్మిషన్ తీసుకుని వెళ్లాల్సి వచ్చే పరిస్థితి ఉండేదని, రెండు ప్రధానులు రెండు జెండాలు రెండు రాజ్యాంగాలు అమలు జరుగుతున్న పరిస్థితిని డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు తీవ్రంగా వ్యతిరేకించి ఆమరణ నిరాహార దీక్ష చేసి పర్మిషన్ లేదని నాటి ప్రభుత్వం చే అరెస్టు చేయబడి మిస్టరీగా మరణించారు. వారి మరణం తర్వాత రెండు ప్రధానులు రెండు జండాలు పర్మిషన్ తీసివేయబడి 370 ఆర్టికల్ మాత్రమే అమలులో ఉందని అది నేటి ప్రభుత్వం రద్దుచేసి కాశ్మీర్ నిభారతలో అంతర్భాగం చేసిందని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులు దేశం పట్ల దేశనాయకుల పట్ల వారి త్యాగంగ పట్ల అవగాహన పెంచుకొని మీ యువశక్తిని దేశం కోసం సమాజ హితం కోసం ఉపయోగించాలని సోషల్ మీడియా ప్రభావాల వల్ల ఎట్టి పరిస్థితులలోను వ్యక్తిత్వాలు కూల్పోకూడదని, కుటుంబ గౌరవాన్ని నివసిస్తున్న గ్రామ గౌరవాన్ని దేశ గౌరవాన్ని ప్రతిష్ట చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని కల్పించిన సూర్య కళాశాల యాజమాన్యం కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ మేరా యువ భారత్ టీం ధన్యవాదాలు తెలిపారు.

**ఇట్లు**
**సాయి సింగ్ తివారి**
**మేరా భారత్ ప్రోగ్రాం కోఆర్డినేటర్**

# డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే భారతదేశం ప్రజాస్వామ్యంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచింది

- **వెలిమినేటి సురేష్ (జనరల్ సెక్రటరీ,యువజన కాంగ్రెస్,తెలంగాణ రాష్ట్రం),(ఇంచార్జ్,యువజన కాంగ్రెస్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా)**



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.07) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 221వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా వెలిమినేటి సురేష్ (జనరల్ సెక్రటరీ, యువజన కాంగ్రెస్,తెలంగాణ రాష్ట్రం) మరియు (ఇంచార్జ్,యువజన కాంగ్రెస్,మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.సురేష్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశం ప్రపంచంతో పోటీ పడుతుంది అంటే,అది డా.బాబాసాహెబ్ అంబెద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని తెలియజేసారు. బాబాసాహెబ్ కొన్ని వర్గాల కోసం మాత్రమే రాజ్యాంగం రాయలేదు.భారత దేశంలో ఉన్న సబండ వర్గాల కోసం రాసి,దేశ ప్రగతికోసం రాసారు అని తెలియజేసారు. అందరూ కూడా భారత రాజ్యాంగాన్ని అనుసరించు స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు.ఏ ఒక్కరు కూడా ఒకరికంటే ఎక్కువ,ఏ ఒక్కరు ఒకరికంటే తక్కువ కాదు అందరూ కూడా సమానమే అని తెలియజేసారు.ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం రోజున బాబు జాగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి వర్ధంతి చేయడం జరిగింది.సురేష్ నాయక్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అరుణ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చరిత్రను తెలియజేయటం జరిగింది.ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ పుట్టారు.ఆయన తండ్రి శోబీరామ్,తల్లి వసంతిదేవి.బీహార్లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారు.శోబీరామ్ మొదట బ్రిటీష్ సైన్యంలో ఉద్యోగం పొందినా వలస పాలకుల విధానాలు నచ్చక ఉద్యోగానికి స్వస్తి పలికి.సొంత గ్రామమైన చాంద్వాలో తమకున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు.వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ నమ్మిన సిద్ధాంతాల ప్రకారం తన కొడుకులను ఆయన తీర్చిదిద్దారు.మానవతావాదం,ఆదర్శవాదం మొదలైన విలువలను జగ్జీవన్ రామ్ తండ్రి నుంచే నేర్చుకున్నారు.చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన జగ్జీవన్ రామ్ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంది.తల్లి వసంతి దేవి వాటన్నింటినీ ఎదుర్కొంటూ జగ్జీవన్ రామ్ చదువుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశారు.ఇదే సమయంలో జగ్జీవన్ రామ్ కు కుల వివక్ష,సామాజిక అసమానతలకు సంబంధించిన ఎన్నో అనుభవాలు ఎదురయ్యాయి.వాటికి వ్యతిరేకంగా చిన్నప్పటి నుంచి ఆయన పోరాటం చేయడం మొదలుపెట్టారు.ఆయన చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవించాడు.పాఠశాలలో విద్యార్థుల కోసం మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ రెండు కడవలపై 'హిందూ పానీ','ముస్లిం పానీ' అని రాసి ఉంచేవారు.అయితే జగ్జీవన్ రామ్ హిందూ పానీలో మంచినీరు తాగారని హిందూ విద్యార్థులు ఆ కుండలోని నీరు త్రాగేవారు కాదు.ఈ ఉదంతంతో ఆగ్రహించిన బాబు ఒక రాయి విసిరి ఆ కుండను ముక్కముక్కలు చేశాడు. అప్పుడు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు 'హరిజన పానీ' అనే మరో కుండను ఏర్పాటుచేశాడు.జగ్జీవన్ రామ్ ఆ కుండని కూడా పగులకొట్టాడు.ఇక చేసేదేమీలేక ఆ పాఠశాల వారు ఒకే కుండను ఏర్పాటుచేశారు.ఈ సంఘటనలో జగ్జీవన్ రామ్ గెలిచినా ఆయన గుండె ఆవేదనతోనూ, కోపంతోనూ నిండిపోయింది.ఆ అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతివైపు ముందుకు సాగడానికి ప్రేరణనిచ్చాయి.1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు.బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్ట్అయ్యారు.రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక,రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు.1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారు.1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా,1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు.దేశంలో హరిత విప్లవం సక్సెస్ చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు.అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు.కాంగ్రెస్(ఇందిరా) పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు.స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా, సామాజిక సమనాత్వానికి మద్దతుగా ఆయన ఎంతో పోరాడారు.చిన్నతనం నుంచి తనకు ఎదురైన అంటరానితనం,కుల వివక్ష, సామాజిక అసమానతపై నిరసన గళాన్ని వినిపిస్తూ వచ్చారు.సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు చేశారు.అణగారిన వర్గాల్లో సమానత్వాన్ని ప్రోత్సహించాలనే తపనకు ఆజ్యం పోశాయి అని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.ఈ రోజు సూక్తి యం.భరత్ చెప్పారు :పౌరుని నైతిక అభివృద్ధి దేశ నిజమైన అభివృద్ధి అని అంబెద్కర్ మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్(అద్యేక్షులు, అంబేద్కర్ యువజన సంఘం), కే.నర్సింగ్ రావు (అధ్యక్షులు,గంగపుత్ర సంఘం), కె సత్యం,చల్లాపురం నారాయణ,మీసాల రాజేష్ కుమార్ (అద్యేక్షులు,ఎస్సి సెల్,పోచారం మున్సిపాలిటీ), బి.సంజీవ్ రెడ్డి, ఎస్.శ్రీకాంత్, జి.సల్మాన్ రాజ్, బి.మణికెంతన్ రెడ్డి,కె వినోద్ కుమార్, క్రాంతి గౌడ్, గంగారాం ఆంజనేయులు, ఎస్.కృష్ణం రాజు, బి.గణేష్ గౌడ్, సి.నిఖిల్, ఇ విష్ణు, డి.భరత్, జె.అఖిల్, లలిత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాత విద్యార్థులు కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**




2006-09 డిగ్రీ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం. షాద్ నగర్ పట్టణంలోని సర్దార్ వల్లభ భాయ్ పటేల్ డిగ్రీ కళాశాలలో 2006-09 బి.ఎస్.సి..ఎం.పి.సి. విద్యార్థులు అపూర్వ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు. 15 సంవత్సరాల తర్వాత ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి అనుభవాలను పంచుకోవడం, ఆత్మీయంగా కలవడం బాగుందని ఉపాధ్యాయులు అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ అందరూ కలిసి మెలిసి ముందుకు సాగాలని కోరారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలు.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**



కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు సందర్భం పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుముందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదేపు మధు ఎంబేరి సత్యనారాయణ చిట్యాల లక్ష్మణ్ తేద్దు విజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతగూడ లక్ష్మీదేవి ఆలయాన్ని దర్శించుకున్న ఒన్కల్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో గల శ్రీ లక్ష్మీదేవి ఆలయాన్ని దర్శించుకున్న పోనకల్ గ్రామపంచాయతీ ఈవో రాహుల్ వారి సతీమణి వారి అమ్మ గారితో నేడు దర్శించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ చింతగూడ శ్రీ లక్ష్మీదేవి మహిమగల తల్లి అని కోరుకున్న కోరికలు తక్షణమే నెరవేరుతాయి అని ఈరోజు చాలా సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు

# మాచర్ల లో ఘనంగా జరిగిన భారతదేశపు దళిత తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

- **పాల్గొన్న కుక్కమూడి ప్రసాద్, పేరుపోగు జార్జి, దళిత నాయకులు**



**జనసముద్రంన్యూస్, మాచర్ల , జూలై 6**

06-07-2025 ఆదివారం పల్నాడు జిల్లాలోని మాచర్ల పట్టణంలోని భారత దేశపు దళిత తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం దళిత బహుజన భీమ్సేన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదటిగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ... విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని బాబు జగ్జీవన్ రామ్ దళిత కుటుంబంలో జన్మించి కష్టపడి చదువుకొని మాజీ ఉప ప్రధాని స్థాయికి ఎదిగి స్వాతంత్ర ఉద్యమంలో స్వాతంత్రం కోసం పనిచేసి ఈ దేశానికి సేవ చేయటం గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం, సమాజంలో అణగారిన కులాల హక్కుల కోసం, సంక్షేమం కోసం, వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘసంస్కర్త, స్వాతంత్రం సమరయోధుడు ఈ దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ అని, కేంద్రంలో అనేకమైన మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకు వన్నెతెచ్చిన రాజకీయ నాయకుడు బాబు జగ్జీవన్ రావు అని ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజారావు, సీనియర్ దళిత నాయకులు మాచవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి హనుమాన్ ఆటో యూనియన్ నూతన కమిటీకి తుంగతుర్తి రవి శుభాకాంక్షలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.07) జనసముద్రం న్యూస్**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ని ఆదివారం రోజున మేడిపల్లి హనుమాన్ ఆటో యూనియన్ నూతన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యూనియన్ నూతన ప్రెసిడెంట్ ఏ.చంద్రారెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఎండీ.రహీమ్ లను తమ ఎన్నికల వివరాలను తుంగతుర్తి రవితో పంచుకున్నారు.తనదైన శైలిలో వారిని ఆదరిస్తూ,శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఆటో యూనియన్ల ఉనికి ప్రజల దైనందిన జీవనంలో కీలకమని,ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఆటో డ్రైవర్ల పాత్ర అపారమని ప్రశంసించారు.నూతన కమిటీ సమిష్టిగా పని చేస్తూ డ్రైవర్ల హక్కులను కాపాడుతూ,సంఘాన్ని అభివృద్ధిపథంలో నడిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణయ్య,రాజు యాదవ్, రామక్, పవన్, బాబు గౌడ్, అమీర్, సోమరాజు, సహదేవ్, శ్రీను, గణేష్, శివకుమార్, నర్సింహులు, ఖాదర్ వల్, సైదులు, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.